# వ్యక్తిగత శ్రమ - 101

అపొ. కార్య 21:15-36

**ఉపోద్ఘాతం:**

పౌలు ఫిలిప్పీ పత్రికలో తన భావోద్రేకాలను ధార పోస్తాడు.

> **"ఏ విధముచేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని ఆయన మరణ విషయములో సమానానుభవముగలవాడనై, ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను."** (ఫిలిప్పీ 3:10-11)

నూతన నిబంధనలో గ్రీకు పదాలు జ్ఞానం తెలుసు కొనుట లేదా తెలిసికొనియుండుట అనగా అది విజ్ఞానపరంగా సత్యాన్ని తెలుసుకొనుటను తెలుపుతోంది. బైబిలు సిద్ధాంత పరీక్షను తీసుకున్నప్పుడు కొన్ని సత్యాలను విజ్ఞానపరంగా తెలుసుకుంటావు. తద్వారా ఉత్తమ శ్రేణి మార్కులను సంపాదించుకుంటావు.

జ్ఞానమునకు మరో గ్రీకు పదముంది, "గినోస్కో" అనగా ఒక విషయాన్ని అనుభవపూర్వకంగా తెలిసికొనుట. తెలుసు కొనుట మరియు తెలియబడుట. ఇది ఇద్దరి మధ్య ఏర్పడే వ్యక్తిగత సంబంధం.

ఫిలిప్పీ 3:10లో నేను ఆయనను ఎరుగు నిమిత్తం అని పౌలు వ్రాస్తాడు. అయితే పౌలు ఇక్కడ "అయిడా" అనే పదం వాడడు. ఎందుకంటే తనకు అప్పటికి క్రీస్తు తన వ్యక్తిగత రక్షకుడు అని తెలుసుకొనియున్నాడు. నా గుణశీలంలోని ప్రతి దశలో నేను ఆయనచే ప్రభావితుడనై యున్నాను.

ఫిలిప్పీ 4:5వ వచనంలో ఇదే పదం వాడబడింది. ఇది చుట్టునున్న ప్రపంచాన్ని తెలియబరుస్తోంది.

> **"నీ సహనమును సకలజనులకు తెలియబడనియ్యుడి. ప్రభువు సమీపముగా ఉన్నాడు."**

"మృధువైన మాట" అనగా దీనమైన ఓపిక, సహనం గలిగిన మాట. ఇది అన్యాయం, అవమానం. సరిగా చూడక పోవడంను తెలుపుతుంది. నీకు కలిగిన వ్యక్తిగత అవమానం సకల జనులకు తెలియబడనియ్యుడి.

"గినోస్కో" అనగా "తెలియబడిన" అని అర్థం. ఇదే భావాన్ని తెలుపుతోంది. నీవు ప్రభువుచే ఎంతో సన్నిహితంగా తెలియబడ్డావు. తద్వారా నీకు ఏదో జరిగినందువల్ల నీవు పూర్తిగా భిన్నమైన వ్యక్తివి అయ్యావు.

గనుక, నాకు క్రీస్తు తెలిసియుంటేచాలు. దాని అర్థమేంటి? వారికి ఏం తెలిసియుండాలి?

దీనిని సరిగా అన్వయించినట్లయితే మనం క్రీస్తును ఆయన ప్రేమను సన్నిహితంగా తెలుసుకొనియున్నట్లయితే తద్వారా ఆయనకు లోబడియుండుటయే. క్రీస్తు లోకములో జీవించినప్పుడు ఆయనలా ప్రవర్తించడమే. అప్పుడు మనం ఆయనను అనుభవపూర్వకంగా తెలుసుకోవడమే.

మనలో అందరం అధిక భాగం ఫిలిప్పీ 3:10 లో మొదటి

భాగాన్ని తెలుసుకొని ప్రేమిస్తాం. అసలు కష్టమేమిటంటే పౌలు పని ముగియలేదు. ఆ వాక్యం తర్వాత చిన్న మాట అక్కడుంది. మరియు ఆ వాక్యాన్ని మరల చూచి గుర్తించు.

> **"ఏ విధముచేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని ఆయన మరణ విషయము లో సమానానుభవముగలవాడనై, ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను."** (ఫిలిప్పీ 3:10-11).

మనం ఇంకా "గినోస్కో" అనే పదం ద్వారా "అనుభవం" అని గ్రహిస్తాము. పునరుత్థాన సిద్ధాంతాన్ని గూర్చిన దేవశాస్త్ర పరమైన మరియు విజ్ఞాన పరమైన విషయాలను తెలుసుకోవాలి అని పౌలు అనడం లేదు. "నాకు తెలుసు నేను ఆ పరీక్షలో ఉత్తీర్ణుడనయ్యాను."

పునరుత్థానమును గూర్చిన వాస్తవాలు నాకు తెలుసు. వాస్తవానికి పౌలు పునరుత్థానుడైన క్రీస్తును చూచాడు. అతడు పరలోకాన్ని చూచే తరుణం కూడ అతనికి లభించింది.

అలా అయితే పౌలు పునరుత్థానశక్తిని గూర్చి ఎందుకు తెలుసుకోవాలనిపించింది. అది నీ జీవితంలో వ్యక్తిగతంగా ఎందుకు తెలుసుకోవాలి?

నేను ఒక చిన్ని హెచ్చరికను ఇస్తాను. నీకు జవాబు ఎక్కడ దొరుకుతుందో నేను చెప్తాను.

కొలస్సీ 3:1-2

> **"మీరు క్రీస్తుతో కూడ లేపబడిన వారైతే పైనున్న వాటినే వెదకుడి. అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండి యున్నాడు. పైనున్న వాటి మీదనే గాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి. ఏలయనగా మీరు మృతిపొందితిరి. మీ జీవము క్రీస్తుతో కూడ దేవుని యందు దాచబడియున్నది."**

నిజంగా పునరుత్థాన శక్తిని అనుభవించినట్లయితే నీవు లౌకిక తత్వానికి వ్యతిరేకంగా జీవిస్తావు. నీ ప్రేమాభిమానాలన్నీ ఈ జీవితంగాక, రానైయున్న జీవితంపై ఉంటాయి.

నీకు వ్యక్తిగతంగా పునరుత్థాన శక్తి తెలియాలంటే నీవు ఆ తప్పెట శబ్దానికి వ్యతిరేకంగా నడుస్తావు. గనుక పునరుత్థాన బలం నీకు తెలుసా?

నీవు సమకాలీన క్రైస్తవ్యాన్ని గైకొని ఈ వచనాన్ని పోల్చుకుంటే వారిలో 100% మొదటి దశ క్రైస్తవ్యానికి నీవు ఒప్పుకుంటావు.

### క్రీస్తు నెరుగు నిమిత్తం...

**పునరుత్థానబలం ఎరుగు నిమిత్తం...** నాకు ఇది చాలా ఇష్టం! తదుపరి దశలో సంఖ్యలన్నీ పడిపోతున్నాయి. ప్రశ్న ఇలా ఉండవచ్చు. దేవుని రాజ్యం వైపు కేంద్రీకరించుటకు బదులు నేను ఆయన వైపే నా దృష్టిని సారించాలా? అది నా ఆర్థికస్థితిని యెలా ప్రభావిత పరుస్తోంది?

నాటకీయంగా !

చివరి వచనం వైపు మళ్ళు

ఆయన శ్రమలను సహవాసంతో ఉండునిమిత్తం

క్రీస్తు శ్రమలలో పాలిభాగస్థులగు నిమిత్తం ఎందరు సంతకం చేస్తారు?

పౌలుకు శ్రమలన్నీ కావాలి? వాస్తవానికి పౌలు క్రీస్తును తెలుసుకోవాలని చాల కోరిక కలిగియున్నాడు. క్రీస్తుచే ప్రభావితుడవ్వాలి. క్రీస్తుతో సన్నిహితంగా ఉండి పరలోకంలో ఆయన కొరకే జీవించాలి. పౌలు గాఢాంధకారపు లోయలో మరణచ్ఛాయలో క్రీస్తువలె నడవాలని ఆయన ఆశయం.

పౌలు ఇలా అంటాడు. ప్రభువా నేను నీవలె ఉండాలను కున్నాను. అలా చేయు నిమిత్తం పర్సనల్ సఫరింగ్ అనే కోర్సును చదవనిమ్ము.

నేను మిమ్ములనందరినీ అపొ.కార్య. 21వ అధ్యాయంకు ఆహ్వానిస్తున్నాను.

ఇప్పుడు పౌలు యెరూషలేముకు వెళ్ళాడని జ్ఞాపక ముంచుకో! అతని స్నేహితులు, సహచరులు వద్దని చెప్పినా వెళ్ళాడు. మన బైబిలు పఠనంలో దేవుని చిత్తాన్ని వెంబడించుట అనే అంశాన్ని గూర్చి చదివాము. ఎవరు ఒప్పుకోకపోయినా సరే! గనుక బరువైన హృదయంతో లేదా విరిగినలిగిన హృదయంతో అతడు యెరూషలేం విడిచి వెళ్ళాడు.

**మధురమైన కలయిక**

మనం ఇప్పుడు అపొ. కార్య. 21:15-17లో ప్రారంభిస్తాం. ఇక్కడ పౌలు ఒక మధురమైన కలయికతో ప్రారంభించాడు.

> **"ఆ దినములైన తరువాత మాకు కావలసిన సామాగ్రి తీసికొని యెరూషలేమునకు ఎక్కిపోతిమి. మరియు కైసరయ నుండి కొందరు శిష్యులు మొదట నుండి శిష్యుడుగా నుండిన కుప్రీయుడైన మ్నాసోను ఇంట మేము దిగవలెనను ఉద్దేశముతో అతనిని వెంటబెట్టుకొని మాతో కూడ వచ్చిరి. మేము యెరూషలేమునకు వచ్చినప్పుడు సహోదరులు మమ్మును సంతోషముతో చేర్చుకొనిరి."**

నిర్మొహమాటంగా మాట్లాడితే పౌలు యెరూషలేం ప్రయాణంలో ఇదొక్కటే మంచి విషయం. ఇంటికి తిరిగి రావాలని పౌలు హృదయం ఆరాటపడింది. ఇది అతని ప్రియమైన పట్టణం. అపొస్తలుల పట్టణం. పౌలు దేవుని కృపలో అతని జీవితం ఈ మిషనేరి ప్రయాణాలలో ఎలా పొర్లిపారు తుందో తెలుపుతాడు.

సహోదరులందరు మమ్మును ఎంత ఆనందంగా చేర్చుకున్నారో పౌలు చెబుతాడు.

కుటుంబీకులు మరియు స్నేహితులతో కలయిక ఎంత ఆనందంగా ఉండియుండాలి.

**మిషన్ బృందాన్ని పరిచయం చేయుట.**

దీని నిమిత్తం 18-19 వచనాలు కొనసాగించు.

> **"మరునాడు పెద్దలందరు అక్కడికి వచ్చియుండగా పౌలు మాతో కూడ యాకోబు నొద్దకు వచ్చెను. అతడు వారిని కుశలమడిగి, తన పరిచర్యవలన దేవుడు అన్యజనులలో జరిగించిన వాటిని వివరముగా తెలియజెప్పెను."**

ఇది ఒక అధికారిక (అఫీషియల్) కలయిక అని తెలుస్తోంది.

పౌలు తన మిషనేరి బృందంలో నాయకుడైన యాకోబు ముందే వెళ్ళాడు. యాకోబు తాను వ్రాసిన చిన్న పత్రికను బట్టి పేరుగాంచాడు. (యాకోబు పత్రిక). పది సంవత్సరాల నుండి అది ప్రఖ్యాతిగాంచింది. పెద్దలందరూ ఇక్కడే ఉన్నారు. 1200 మంది కంటే ఎక్కువమందికి కుటుంబాలు మన సంఘాన్ని ఒక గృహంగా భావిస్తున్నారు. దేవుని ముందు మనకు ఎంతో గొప్ప బాధ్యత ఉంది. యెరూషలేం సంఘం నిస్సందేహంగా ఒక పొడిగింపబడాల్సిన బాధ్యతయుంది. ఇది ప్రతి ఒక నూతన నిబంధన సంఘానికి వర్తిస్తోంది.

పౌలు తన తోటి సహచరులను యాకోబుకు మరియు పెద్దలకు పరిచయం చేయడాన్ని మనం ఊహించవచ్చు. గనుక యాకోబు పెద్దలను మిషనేరిలకు పరిచయం చేసియుండాలి.

**అద్భుతాలను లెక్కించడం...**

ఈ శుభ వచనాలను అనుసరిస్తూ పౌలు తన మూడు మిషనేరి సంఘటనలను వివరంగా వివరిస్తున్నాడు.

> **"అతడు వారిని కుశలమడిగి తన పరిచర్య వలన దేవుడు అన్యజనులతో జరిగించిన వాటిని వివరముగా తెలియ జెప్పెను."** (అపొ.కార్య. 21:19)

పౌలు దీనిని పూర్తిగా ప్రకటించలేకపోయినా, పౌలు తన మిషనేరి సాహస ప్రయాణాలను వివరిస్తున్నప్పుడు వీరందరు కూర్చొని వాటిని లెక్కించుకొంటుండాలి. అక్కడ చాలమంది కొద్దిలో మృత్యువు నుండి బయటపడియుండాలి. మధ్యరాత్రి భూకంపం నుండి బయటపడియుండాలి. మధ్యరాత్రి భూకంపం నుండి తప్పించుకొనియుండాలి. అతడు ఒక యూరప్‌లోని మొదటి విశ్వాసి వేలకొలది అన్యులు విమోచకుని

నుండి తమ విశ్వాసంతో రక్షింపబడియుండాలి. పౌలు అనేక సంఘాలు స్థాపించియుండాలి. అద్భుతాలు అనేకం చేసి యుండాలి. మాంత్రికులు నోరు మూసుకొనియుండాలి. అలా ఎన్నో కార్యాలు జరిగించియుండాలి.

**కొద్దికాలంపాటే నిలిచిన జయోత్సవం:**

ఇది 20వ వచనంలో ప్రారంభమైంది.

**"వారు విని దేవుని మహిమపరచి అతని చూచి సహోదరుడా, యూదులలో విశ్వాసులైన వారు ఎన్నివేల మందియున్నారో చూచుచున్నావుగదా? వారందరును ధర్మశాస్త్రమందు ఆసక్తి గలవారు!"** (అపో. 21:20)

నీవు ఊహించినట్లు వారు దేవుని స్తుతించడం ప్రారంభించసాగారు.

ఇక్కడ ఉత్సహించవలసింది చాల ఉంది గాని ఆ ఉత్సవం దాని పరిస్థితి చేయిజారిపోయింది. 20వ వచనం ఆఖరి భాగం చదువు.

**"వారందరును ధర్మశాస్త్రమందు ఆసక్తిగలవారు"** (అపో.కా. 21:20 ఎ)

నన్ను క్షమించు... యూరప్‌లో విశ్వసించిన అన్యులను గూర్చి మేము మాట్లాడడంలేదు. మేము జరిపించనైయున్న విజయోత్సవం గాదు.

యూదుల పక్షపాత వైఖరి మరియు అహం ఇంకా అలానే నిలిచియుంది. "అయితే వేలకొలది అన్యులు క్రీస్తు నొద్దకు వస్తున్నారు. మరియు వారి సంగతేంటి? వేలకొలది యూదులకు క్రీస్తును గూర్చి చెప్పడమేగాక పరిశుద్ధుడైన ధర్మశాస్త్రమును ఆసక్తిని కనపరచవలసిన అవసరత కూడ ఉన్నది. గనుక పౌలు గాలి బుడగలో నుండి గాలి వెడలిపోవడం నీవు వింటావు.

వదంతులు ఇంకా అలానే నిలిచియుండడమే గాక, అవి విషపూరితమై కూడ యుంటున్నాయి. అది 21 వచనం వరకు కొనసాగుతునే యున్నది.

**"అన్యజనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు మన ఆచారములు చొప్పున నడువ కూడదనియు నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్టు వీరు నిన్ను గూర్చి వర్తమానము వినియున్నారు."**

ఇది నిజమైన విషయం కాదు. పౌలు తప్పుగా అర్థం చేసుకోబడి ఆయనను అపార్థం చేసుకోవడం జరిగింది. యూదుల సాంప్రదాయాలు, పద్ధతును ఆపమని పౌలు చెప్పలేదు. రక్షణ నిమిత్తం యూదుల కర్మకాండ అవసరత లేదు అని మాత్రమే వెల్లడించాడు. వాస్తవానికి పౌలు సగం యూదుడైన తిమోతిని తీసుకొనివెళ్ళి సున్నతి చేయించాడు. తద్వారా యూదులందరు మనస్సు నొచ్చుకోకుండా ఉన్నారు. పౌలు కేవలం కృపకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చాడు.

గనుక తప్పుడు బోధలు యెలా రగులుకుంటున్నాయో నీవు గమనించావా? 21వ వచనం మళ్ళీ చూడు. తప్పుడు బోధలకు స్థానం లేకపోయినా అవి అమితవేగంతో పాకి పోయాయి. యెరూషలేం సంఘంలో వేలకొలది యూదులు మరియు ఆ పరిసర ప్రాంతాలలోని వారందరు పౌలుకు విరుద్ధంగా ప్రచారం చేయడం సాగించారు.

సామెతలు 16:28లో ఇలా ఉంది.

**"మూర్ఖుడు కలహము పుట్టించును. కొండెగాడు మిత్రబేధం చేయును."**

ఈ సంఘటనపై చక్ స్విండల్ వ్యాఖ్యానంలో పౌలును గూర్చి ఇలా వ్రాస్తాడు.

అపార్థాలు త్వరలో పోవుటకు స్థానిక సంఘం ఎంతో సానుకూలంగా ఉంటోంది. కలుపు మొక్కలు అక్కడ పెరగడానికి అవకాశం వుంది.

అతడు మన తలంపులను చక్కగా నాటి వ్యవసాయం చేస్తాడు. వీటిలో మంచి ఉద్దేశ్యాలు, పక్షపాతంతో కూడినవి

గూడ ఉంటాయి. (అహం ఉంది) ఆ పిమ్మట నిందా రోపణతో గూడిన మాటలను అతడు చెదర గొడతాడు. అవి మొలకెత్తాలని పౌలు కనిపెడతాడు. ప్రస్తుతం పౌలు వేలకొలది మైళ్ళ దూరంలో వున్నట్లు మనకు అర్థం అవుతోంది. అయినప్పటికీ అతనికి తెలియకుండానే అవి అపార్థంకు గురియై, వేగంగా వ్యాపించాయి.

ఇప్పుడు పౌలు తిరిగివస్తాడు. నాయకులందరు ఐక్యంగా ఇలా అంటారు.

అయితే ఇప్పుడు మనం యేం చేయాలి? అక్కడనున్న వారందరికి తప్పకుండా నీవు వచ్చావని తెలుస్తుంది?

పౌలు శీలం పూర్తిగా అపార్థం చేసుకోవడమంటూ ఉండదు. అతని ఉద్దేశ్యాలు ప్రశ్నార్థకమయ్యాయి. అతని యూరోపియా మిషనేరీ ఉద్యమం అతడు ప్రజలను తప్పు త్రోవకు మళ్ళించాడన్న అనుమానంతో నిండుకొని యుండింది. అక్కడ చెప్పబడిన విషయాలు, సలహాలు, లేదా ఆపాదింప బడిన విషయాలు, సలహాలు లేదా ఆపాదింపబడిన విషయాలు మళ్ళా వెనక్కు తీసుకోవడమంటూ ఉండదు.

కెంట్ హ్యూగేస్ ఒక గ్రామీణ స్త్రీని గూర్చి ఒక విషయం ఉంది. ఆమె ఒక కథను ఇలా చెప్పింది. అది కొద్ది కాలంలోనే ఆ గ్రామమంత వ్యాపించింది. నొచ్చుకున్న ఆ వ్యక్తి చాల బాధపడి సంతోషం లేకుండా అయ్యాడు. అయితే ఆ పుకారును వ్యాపింపచేసిన స్త్రీ అది కేవలం పూర్తిగా అసత్యమే అని గ్రహించింది. గనుక ఆమె ఒక వృద్ధుడైన జ్ఞాని వద్దకు వెళ్ళి అప్పుడు జరిగిన నష్టాన్ని ఎలా భర్తీ చేయగలనని ప్రశ్నించింది. ఆమె సమస్య విన్నప్పుడు ఆ జ్ఞాని ఇలా అన్నాడు.

“మార్కెట్టు స్థలానికి వెళ్ళి ఒక కోడిపెట్టను కొనుక్కో. దానిని చంపివేయి. మార్గమధ్యంలో ఇంటికి వెళ్ళేటపుడు దాని ఈకలన్నింటినీ పీకి వేసిన గ్రామంలోని ప్రతి ఇంటి ముందు పారవేయి.

అసాధారణమైన ఆ సలహానుబట్టి ఆ స్త్రీ ఆశ్చర్య పోయినప్పటికీ ఆమె తనకు చెప్పబడినట్లు చేసింది. మరుసటిరోజు ఆమె తాను చెప్పినట్లు చేసేనని ఆ మనిషితో చెప్పింది. “గనుక ఇప్పుడు వెళ్ళి ఆ ఈకలను పోగుచేసికొని నా దగ్గరకు తీసికొనిరమ్మని చెప్పాడు.”

ఆ స్త్రీ తన అడుగు జాడలను కనుక్కోగలిగింది. అయితే గాలి విసిరి ఆ ఈకలను చెదరగొట్టింది. ఆ రోజంతా వెదకిన పిమ్మట ఆమెకు రెండు మూడు ఈకలు మాత్రమే దొరికాయి. అజ్ఞానుడైన వృద్ధుడు ఇలా అన్నాడు. “చూడు. మాటలను జారవిడుచుకోవడం సులభం. అయితే వాటిని మరల వెనక్కు తీసుకోవడం అసాధ్యం.”

వాటికి ఆధారాలు ఉన్నా లేకపోయినా పౌలును గూర్చి వదంతులన్నీ వ్యాపించసాగాయి. వారు తప్పకుండ నీవు మళ్ళీ వచ్చావని వింటారు. మరో మాటలో చెప్పాంటే పౌలు ఇప్పుడు మనం యేంచేయాలి? యూదులకు తప్పకుండ నీవు వచ్చావని తెలుస్తోంది.” అది కష్టానికి దారి తీస్తోంది.”

వారు ఇలా అంటున్నారు విను. పౌలు నీవంటే మాకు ఇష్టం. అయితే నీవు మరో ప్రయాణం తలపెట్టియుండుటే ఎంతో బాగుండేది. పౌలు ఈ ప్రయాణాన్ని పొడిగించు. అక్కడ ఉన్న వారంతా పౌలు ప్రసంగం వినాలని ఆశించారు. యేం చేయాలని వారు ఆశించారు. గనుక వారు ధర్మశాస్త్రం కృపను గూర్చి యేం నమ్మాలనుకున్నారు. మరియు అక్కడకి వారందరికి ఈ వదంతులు సరియైనవి కావని కూడ తెలుసు. వారు మోషేను మరచిపోయేలా చేయమని నేను వారితో అంటున్నానని వారు చెప్పసాగారు. అలా చెప్పమనడానికి ఆధారమేంటి? ఇలా తప్పుడు బోధలు వ్యాపింపచేయడం వల్ల నాకు చెడ్డపేరు వస్తూ, యూరప్‌లోని నా సేవకు భంగం వాటిల్లుతోంది. అది తప్పుగా అర్థం చేసుకోబడుట లేదా? ఇది ఇలా జరుగుటకు నీవు యెలా అనుమతిస్తావు?

యేం జరిగిందో ఊహించుదువా? అక్కడ ఒక ఉపన్యాసమంటూ యేం లేదు. స్వయం రక్షణ అంటూ లేదు. స్వయం సానుభూతి అంటూ లేదు. ఎందుకు? ఎందుకంటే పౌలు క్రీస్తు శ్రమల సహనాన్ని అనుభవించదలచాడు. అక్కడ క్రీస్తు అపార్థం చేసుకోబడ్డాడు. ఆయన తనను తాను

కాపాడుకొనుటకు నిరాకరించాడు.

నేను ఆయనను మరియు ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తం.

**ఒక శ్రమ సేవకుని నమూనా:**

పౌలు ఇక్కడ మనకు ఒక నమూనాను అందించాడు.

- అతడు ఎదురు తిరుగలేదు
- అతని భావోద్రేకాలు అతని తీర్పును వక్రీకరించలేదు.
- పౌలులో ఒక కక్ష సాధింపుకు బదులు అతని ప్రేమ గల స్వభావమే యుంది.
- తనను నిందించే వారి నుండి తప్పించుకోలేదు గాని వారిని తిన్నగా ధైర్యంగా ఎదుర్కోలేదు.
- ప్రతి విషయం లేదా అన్ని విషయాలు దేవుని స్వాధీనంలో ఉన్నాయి. ఆ ఆత్మ విశ్వాసం అతనిలో ఉంది.

పెద్దలు ఆ ప్రణాళికలను అప్పగించారు. 23 మరియు 24వ వచనాలను గమనించు.

> **"కాబట్టి మేము నీకు చెప్పినట్టు చేయుము. మ్రొక్కుబడి యున్న నలుగురు మనుష్యులు మాయొద్ద ఉన్నారు. నీవు వారిని వెంటబెట్టుకునిపోయి వారితో కూడ శుద్ధిచేసికొని, వారు తలక్షౌరము చేయించు కొనుటకు వారికయ్యెడి తగులుబడి పెట్టుకొనుము. అప్పుడు నిన్ను గూర్చి తాము వినిన వర్తమానము నిజము కాదనియు, నీవు ధర్మశాస్త్రమును గైకొని యథావిధిగా నడుచుకొను చున్నావనియు తెలిసి కొందురు."** (అపొ.కార్య. 21:23-24)

సంఘములోని నలుగురు వ్యక్తులు తమ నాజీరు ప్రమాణాన్ని నెరవేరుస్తున్నారు. (మాంసాహారం తినకుండ ఉండుట, జుట్టు కత్తిరించుకోకుండ ఉండుట) గనుక పౌలు ఆ మనుష్యుల నిమిత్తమైన ఖర్చులను నీవు తీసుకో. ప్రతి ఒక్కొక్కని నిమిత్తం మూడు జంతు బలులను, పానీయాలను తీసుకో. గనుక పౌలు ఏడు దినాల శుద్ధీకరణ నియమాన్ని పాటించు.

ప్రస్తుతం వారిలో ఎవరు కూడ ఈ సువార్త సత్యాన్ని ఉల్లంఘించలేదు. ఈ మార్పు కాలంలో, దేవుడు సుమారు 40 సంవత్సరాలు ఓపికతో సహించాడు. తద్వారా వారు యూదా ఆచారాల నుండి విడుదల పొందారు. ఈ కర్మకాండ లేవైన సరే శుద్ధీకరణకు అవసరమైనటువంటివిగావు. అయితే అవి తప్పకుండ దేవుని అర్పణకు బాహ్య సూచనలే!

గనుక పెద్దలు పౌలుతో ఇలా అన్నారు. పౌలు దీనిని నీవు ప్రతిపాదించు. నీవు నిజంగా మోషేకు వ్యతిరేకంగా లేవు అని యూదులందరు తెలుసుకుంటారు.

అపొస్తలులు ఈ ప్రణాళికకు ఆమోదం తెలిపారు.

గనుక పౌలు పెద్దల ప్రణాళికకు అంగీకరించాడు. 25 మరియు 26వ వచనాలు చూడు.

> **"అయితే విశ్వసించిన అన్యజనులను గూర్చి వారు విగ్రహములకు అర్పించిన వాటి రక్తమును గొంతు పిసికి చంపిన వానిని జారత్వమును మానవవలసిన దాని నిర్ణయించి వారికి వ్రాసియున్నామని చెప్పిరి. అంతట పౌలు మరునాడు ఆ మనుష్యులను వెంటబెట్టుకునిపోయి వారితో కూడ శుద్ధి చేసికొని దేవాలయంలో ప్రవేశించి వారిలో ప్రతివాని కొరకు కానుక అర్పించువరకు శుద్ధి దినములు నెరవేర్చుదుమని తెలిపెను."** (అపొ.కా. 21:25-26)

**యూదులు ఈ ప్రణాళికను తప్పుగా అర్థం చేసుకోవడం:**

> **"ఏడు దినములు కావచ్చినప్పుడు ఆసియా నుండి వచ్చిన యూదులు దేవాలయములో అతని చూచి సమూహ మంతటిని కలవరపరచి అతనిని బలవంతముగా పట్టుకొని ఇశ్రాయేలీయులారా సహాయము చేయరండి. ప్రజలకును ధర్మశాస్త్రమునకును ఈ స్థలమునకును**

**విరోధముగా అందరికిని అంతటను బోధించుచున్న వాడు వీడే. మరియు వీడు గ్రీసుదేశస్థులను దేవాలయము లోనికి తీసికొనివచ్చి ఈ పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచియున్నాడని కేకలు వేసిరి. ఏలయనగా ఎఫెసీయుడైన త్రోఫిమును అతనితో కూడ పట్టణములో అంతకు ముందు వారు చూచి వచ్చెనని ఊహించిరి. పట్టణమంతయు గలిబిలిగా ఉండెను. జనులు గుంపులు గుంపులుగా పరుగెత్తికొని వచ్చి, పౌలును పట్టుకొని దేవాలయములో నుండి అతనిని వెలుపలికి ఈడ్చిరి. వెంటనే తలుపులు మూయబడెను. వారతని చంపవలెనని యత్నించుచుండగా యెరూషలేమంతయు గలిబిలిగా ఉన్నదని పలాటపు పై యధికారికి వర్తమానము వచ్చెను; వెంటనే అతడు సైనికులను శతాధిపతులను వెంటబెట్టుకుని వారియొద్దకు పరుగెత్తివచ్చెను. వారు పై యధికారిని సైనికులను రాణువవారిని చూచి పౌలును కొట్టుట మానిరి. పై యధికారి దగ్గరకు వచ్చి అతని పట్టుకొని, రెండు సంకెళ్ళతో బంధించుమని ఆజ్ఞాపించి ఇతడెవడు? ఏమి చేసెనని అడుగగా, సమూహములో కొందరీలాగు కొందరాలాగు కేకలు వేయుచున్నప్పుడు అల్లరిచేత అతడు నిజము తెలిసికొనలేక కోటలోనికి అతని తీసికొనిపొమ్మని ఆజ్ఞాపించెను. పౌలు మెట్లమీదికి వచ్చినప్పుడు జనులు గుంపుకూడి బలవంతము చేయుచున్నందున సైనికులు అతనిని మోసికొని పోవలసివచ్చెను. ఏలయనగా వానిని చంపుకుని జనసమూహము కేకలు వేయుచు వెంబడించెను."**
(అపో.కార్య. 21:27-36)

వానిని తుదముట్టించుడి అన్న గ్రీకు పదాలు ముప్పయి సంవత్సరాల క్రితం జన సమూహంచే యేసుక్రీస్తు తీర్పు తీర్చుటకు తేబడ్డాపుడు పలికిన పలుకులు.

వాస్తవానికి పౌలు కూడ క్రీస్తు శ్రమలనే అనుభవిస్తున్నాడు. కొట్టబడి, అమితంగా దెబ్బలు తిన్న ఈ వ్యక్తి ఆ ప్రదేశం విడిచి వెళ్ళడం మినహా మరేం చేయగలడు.? సరిపడినంత నాకు చాలు.

పౌలు స్థానంలో నిన్ను నీవు ఊహించుకో? యేసుప్రభువు యెరూషలేం తేబడుటలోనే నీ హృదయం విచ్ఛిన్నమైంది. తద్వారా దేవుని చిత్తాన్ని నీవు గ్రహించియుండాలి. ఆ పిమ్మట సంఘంలోనే నీపట్ల జరుగుచున్న కుట్రను నీవు గ్రహించి యుండాలి. నీవు అపార్థం చేసుకోబడి, దూషింపబడ్డావు. తప్పుగా అర్థం చేసుకోబడ్డాడు.

పౌలు నీవెందుకు ఇక్కడ నుండి తప్పుకోగూడదు.

కారణం – ప్రజల కొరకు పౌలుకు ఆసక్తి ఉంది. దేశం కొరకు ప్రేమ ఉంది. సువార్త ప్రకటించాలన్న కోరిక ఉంది. ఆ కార్యంలో అతడు అపార్థం చేసుకొని, తప్పుగా ప్రజలచే అతడు అన్వయించబడినప్పటికీ దెబ్బలు తిన్నప్పటికీ చివరకు చంపబడినప్పటికీ పర్వాలేదు. ప్రియ స్నేహితులారా, అతని ఉద్రేకమే అతడిని క్రీస్తుకు దాసోహమయ్యేలా చేసింది. ఆయన పునరుత్థాన శక్తిని తెలుసుకొనేలా చేసింది. అదే అనగా ఆయనతోటి సహవాసం పౌలు తన సేవను విడిచిపెట్టకుండా చేయగలిగింది.

లోలిటిల్ ఫుట్ బాల్ కోచ్‌గా జార్జి టౌన్ విశ్వవిద్యాలయం లో ఉన్నప్పుడు ఒక ప్రత్యేకమైన సంఘటన జరిగింది. ఆయన జట్టులో ఒక సగటు ఆటగాడు ఉండేవాడు. అతనికి ఆటలో పాల్గొనడానికి తరచుగా ఉండేవాడు. అతనికి ఆటలో పాల్గొన డానికి తరచుగా సమయం దొరికేది కాదు. కోచ్ లిటిల్‌కు అతడంటే ఇష్టం. అతడు ఈ యువకుడు ఆటస్థలంలో తన తండ్రి చేతిలో చేయివేసి అనేక సందర్భాలలో తిరుగుతూ ఉండేవాడు.

ఒకరోజు ఒక ప్రత్యర్థి విశ్వవిద్యాలయంలో అతడు ఆట ఆడుతున్నప్పుడు ఆ యౌవనస్థుని తల్లి వాళ్ళ నాయన ఉదయం గుండెపోటుతో చనిపోయాడని పిలిచి చెప్పింది. ఆ విద్యార్థి భూస్థాపన కార్యక్రమానికి ఇంటికి వెళ్ళి మూడు దినాల తరువాత వెళ్ళి మళ్ళా తిరిగివచ్చి ఆ కోచ్‌ను నా కొరకు మళ్ళా ఆట ప్రారంభిస్తారా అని అడిగాడు. బహుశా ఇలా చేయడం నాతండ్రికి చాల ఇష్టం.

కొన్ని క్షణాల ఆగి, లో లిటిల్ మంచిది. అయితే రెండు దినాల పిమ్మట నిన్ను తిరిగి టీమ్‌లో చేర్చుకోవడం జరుగు తోంది అని చెప్పాడు.

తన మాట ప్రకారం అతడు ఆ యువకుని వెనక్కు తీసుకున్నాడు. ఒక గంట వరకు ఆ ఆటగాడు ఒక అమెరికా వాని వలె ఆట సాగించాడు. ఆట ముగిసిన పిమ్మట ఆ కోచ్ ఇలా అన్నాడు. కుమారుడా, ఇంతకు క్రితం నీవు ఇంత మంచిగా ఎన్నడూ ఆడలేదు. అప్పుడు ఆ యువకుడు ఇలా అన్నాడు మంచిది. నీవు నేను నా తండ్రి చేతిలో చేయి వేసి నడవడం ఎప్పుడైనా చూసావా? అతడు కేవలం గుడ్డివాడు. కాని ఇప్పుడు నా తండ్రి పై నుండి నా ఆటను చూస్తున్నాడు. అందుకే నేను బాగా ఆడుతున్నాను.

మా ఆటను చూస్తున్న వారిని చూచావా? అతడు ఒక్కడే యేసుక్రీస్తు! యేసుక్రీస్తు మాత్రమే మా ఆటను చూస్తున్నాడు. ఆయన కొరకే మేము ఆడాలి.